సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

మంగళవారం, జులై 02, 2024

డిజిటల్



# మొగోడివి అయితే.. వారితో

2 లో

# రాజీనామా చేయించు

## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

మరి ఎవర్నీ పిచ్చికుక్క మాదిరి కొట్టాలి..?

రాహుల్ గాంధీ మాటలకు కట్టుబడి ఉండాలి

జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

---



- బెయిల్ పిటిషన్లు తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు
- తీహార్ జైల్లోనే ఉండనున్న ఎమ్మెల్సీ

ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. రెండు వేర్వేరు పిటిషన్లు వేయగా.. రెండింటినీ ధర్మాసనం తిరస్కరించింది. సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలంటూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈడీ కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. అటు తర్వాత న్యాయస్థానం ముందు హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో తీహార్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఆమె జైల్లోనే ఉంటున్నారు. తాజాగా వేసుకున్న రెండు పిటిషన్లు తిరస్కరణకు గురవ్వడంతో ఆమె తీహార్ జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# కవితకు చుక్కెదురు

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి

'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'

ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342



## అధికారుల తీరుతో నిరాశే మిగిలింది

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్**

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జిల్లా విద్యాధికారుల తీరువల్ల ఉపాధ్యాయులకు నిరాశే మిగిలిందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ అన్నారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దశాబ్ద కాలంగా బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఎస్జీటీలకు జిల్లా విద్యాధికారులు నిరాశ మిగిల్చారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు సమన్వయ లోపం కారణంగా రిలీజ్ చేయడం లేదని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రిలీవ్ అయిన ఉపాధ్యాయులు విధుల్లో చేరలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ యుటిఎఫ్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వీరిలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాటి రమేష్, పరకాల రవీందర్, రవి, ఆడెపు శివకుమార్, పొలాస మల్లేశం, సమ్మయ్య, నజీరుద్దీన్ ఉన్నారు.



## లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

**లయన్స్ క్లబ్ సిరిసిల్ల 52వ కార్యవర్గం ప్రమాణ స్వీకారం**

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** లయన్స్ క్లబ్ అఫ్ సిరిసిల్ల 52వ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్‌గా బచ్చు భానుచందర్, సెక్రటరీగా డా. దోర్నాల శ్యామ్ సుందర్ రెడ్డి, కోశాధికారిగా డా. పబ్బు యాదగిరి గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టలేషన్ ఆఫీసర్‌గా  పీడీజీ అనంతుల శివప్రసాద్, గెస్ట్ అఫ్ హానర్‌గా పీడీజీ నాగుల సంతోష్ గౌడ్, రీజియన్ చైర్ పర్సన్ పోతని ప్రవీణ్ , జోనల్ ఛైర్ పర్సన్ మడపు నవీన్‌రెడ్డి, ప్రోగ్రాం చైర్ పర్సన్‌గా గుగ్గిళ్ల జగన్‌గౌడ్,  సిరిసిల్ల లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# మొగోడివి అయితే.. వారితో రాజీనామా చేయించు

- రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- మరి ఎవర్నీ పిచ్చి కుక్క మాదిరి కొట్టాలి..?
- రాహుల్ గాంధీ మాటలకు కట్టుబడి ఉండాలి
- జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. నీవు మొగోడివి అయితే.. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రా... ఓట్లతోని కొట్టి ఆ ఆరుగురిని శాశ్వతంగా రాజకీయ సమాధి చేసే బాధ్యత తెలంగాణ సమాజం తీసుకుంటది అని కేటీఆర్ చెప్పారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్హించ◌ిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిజంగా రోషం, దమ్ముంటే పదవికి రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నాం కదా అని కొందరు అంటున్నారు. మనకు వాళ్లకు తేడా ఏందో తెలవాలి. పార్టీ ఫిరాయింపులు చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఆయారాం.. గయారాం.. విషబీజానికి మొగ్గ తొడిగింది ఇందిరా గాంధీ. హర్యానాలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను గుంజుకున్నది.. ఇందిరా గాంధీ. అలా పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని కేటీఆర్ గుర్తు చేశారు.

**రాజ్యాంగబద్ధంగా విలీనం అయ్యారు**

2004లో టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నారు. టీఆర్ఎస్ నుంచి 26 మంది గెలిస్తే.. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే ప్రయత్నం చేశారు. 2014లో కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. 2014 తర్వాత రేవంత్ రెడ్డి 50 లక్షలతో ఎమ్మెల్యేను కొనుగోలు చేస్తూ అడ్డంగా దొరికి జైలుకు పోయిండు. మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేశాడు రేవంత్ రెడ్డి. టీడీపీ, బీఎస్పీ నుంచి మూడింట రెండొంతుల మంది మన పార్టీలో విలీనం అయ్యారు రాజ్యాంగబద్ధంగా. మనం రాజ్యాంగాన్ని, చట్టాన్ని తుంగలో తొక్కలేదు. 2014లో టీడీపీ నుంచి 15 మంది గెలిస్తే 10 మంది, బీఎస్పీ నుంచి గెలిచిన ఇద్దరు కలిసి బీఆర్ఎస్‌లో విలీనం అయ్యారు. 2018లో కాంగ్రెస్ నుంచి 18 మంది గెలిస్తే.. 12 మంది చేరారు. రాజ్యాంగబద్ధంగా మూడింట రెండొంతుల మంది చేరారు. ఒక్కొక్కరు వచ్చి కండువా కప్పుకోలేదు. ఆ పని కేసీఆర్ చేయలేదు అని కేటీఆర్ వివరించారు.

**మరి ఎవర్నీ పిచ్చి కుక్క మాదిరి కొట్టాలి..?**


పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యేలను కుక్కల మాదిరి రాళ్లతో కొట్టి చంపాలని రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడారు. మరి ఇప్పుడు ఎవరు పిచ్చికుక్క.. ఎవర్నీ రాళ్లతో కొట్టిచంపాలి. మీ చెమట, మీ రక్తం ధారపోసి గెలిపించాక పార్టీ ఫిరాయింపులు చేస్తే అలాంటి వారిని రాళ్లతో కొట్టిచంపమని రేవంత్ రెడ్డే చెప్పిండు. మరి ఎవర్నీ పిచ్చి కుక్క మాదిరి కొట్టాలి..? ఎవర్నీ రాళ్లతో కొట్టాల్సిన అవసరం లేదు కానీ.. రేవంత్ రెడ్డి నీవు మొగోడివి అయితే.. నీకు దమ్ముంటే తీసుకున్న ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రా.. ఓట్లతో కొట్టి ఆ ఆరుగురిని రాజకీయంగా శ్వాశతంగా సమాధి చేసే బాధ్యత తెలంగాణ సమాజం తీసుకుంటది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**రాహుల్ గాంధీ కూడా చాలా మాట్లాడారు**

ఒక్క రేవంత్ రెడ్డే కాదు.. అందరూ మాట్లాడారు.. రాహుల్ గాంధీ కూడా చాలా మాట్లాడారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో ఫిరాయిస్తే ఆటోమేటిక్ డిస్ క్వాలిఫికేషన్ చేస్తా అని రాహుల్ తుక్కుగూడలో నరికిండు. మేనిఫెస్టోలో పెట్టుడు కాకుండా పాంచ్ న్యాయ్ అనే దాంట్లో కూడా పెట్టారు రాహుల్ గాంధీ. ఇక జీవన్ రెడ్డి కూడా ఆగమైండు.. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారొద్దని మేం మేనిఫెస్టోలో పెట్టామని జీవన్ రెడ్డి చెప్పిండు. ఇక ఇప్పుడు జగిత్యాల ప్రజలు నిర్ణయం తీసుకోవాలి. ఓట్లకు వస్తే ఉరికిచ్చి ఉరికిచ్చి కొట్టాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో మృతుని కుటుంబానికి తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందించారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన జల్లా సాయిలు అనే వ్యక్తి ఫిట్స్ తో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెల్ల రవికుమార్ యువసేన సభ్యులు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్ల రవికుమార్ యువసేన నిర్వాహకులు తెల్ల రవికుమార్, సభ్యులు కప్ప సంతోష్ వినోద్ పటేల్ పప్పుల యోగేష్ దామరంచ సంతోష్ కుల పెద్దలు కాలనీవాసులు హన్మాండ్లు కిష్టయ్య రాజు ఆనంద్ బ్రహ్మం శ్రీనివాస్ గౌడ్ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన ఉద్యమాల్లో ముందుంటా..



**బీజేవైఎం పట్టణ కార్యదర్శి జాగిరి చంద్రశేఖర్**

**సిరిసిల్ల (సిరిసిల్ల) :** ప్రజల సమస్యలపై స్పందించడంలో ముందుంటారని బీజేవైఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి జాగిరి చంద్రశేఖర్ అన్నారు. తనపై నమ్మకం ఉంచి బీజేవైఎం సిరిసిల్ల పట్టణం కార్యదర్శిగా నియామకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిజాయితీతో పనిచేస్తూ పార్టీ ప్రతిష్ట పెంచుతాను తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు వంగ అనిల్ కుమార్ కు, సహకరించిన నేతలు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా డాక్టర్స్ డే

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరిలో సోమవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను ఏర్పాటు చేశారు. కోటగిరి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. కోటగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ సుప్రియ, హెల్త్ సూపర్వైజర్ జ్యోతిలను పూలమాలు శాలువాలతో సత్కరించారు. వైద్యులు దేవుళ్ళతో సమానమని వైద్య వృత్తి పవిత్ర మైన వృత్తి అని లైన్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు. వైద్య వృత్తిలోకి రావడం వారు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని వైద్యుల వల్ల వైద్య సిబ్బంది వల్ల ఎందరో రోగుల ప్రాణాలు కాపాడబడుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యుల కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు పటేల్, కప్ప సంతోష్, మాజీ అధ్యక్షులు తెల్ల రవికుమార్, సభ్యులు శివ చరణ్ పటేల్, మహ్మద్ అలీ, వడ్ల ఉమాకాంత్, రుద్రంగి సందీప్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.





### డాక్టర్లను సన్మానించిన కార్పొరేటర్లు కె జగన్, మంత్రి సత్యనారాయణ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) ను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం జగద్గిరిగుట్టలోని కార్యాలయంలో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగద్గిరిగుట్ట, సూరారం డివిజన్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కార్పొరేటర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. వైద్యులను దేవునితో సమానంగా చూడడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఎల్లవేళలా పేద ప్రజలకు అందు బాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి ,పి.ఎం.పి డాక్టర్ల కు ఆయన కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు విష్ణువ ర్ధన్, రవికుమార్, రాము, శోభన్ బాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ సునీల్ కుమార్ చౌదరికి ఘన సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎక్లాస్ పూర్ క్యాంప్ గ్రామానికి చెందిన కొత్తపల్లి సహకార సంఘ చైర్మన్ డాక్టర్ వేణిగాళ్ల సునీల్ కుమార్ చౌదరికి జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని బోధన్ లోని లైఫ్ స్టైల్ క్లినిక్ వద్ద పాత్రికేయులందరూ కలిసి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిర క్షణలో లక్ష్యంగా ప్రజలను ఆరోగ్యంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా బోధన్ లోని సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సేవా దృక్పథంతో పని చేస్తూ పేద ప్రజల కోసం తోచిన సహాయాన్ని అందిస్తూ ఉంటారని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కమిటీ సభ్యులకు ఆయన వంతుగా 1లక్ష రూపాయలు ఖరీదు గల డిజె సౌండ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు నాగేశ్వరరావు సాంబశివరావు. నాగరాజు కృష్ణ ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కేది ఎవరికో?

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి దక్కేనో అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. జువ్వాడి అండదండలు నిస్వార్ధ నాయకుడు కొంతం రాజం కు ఉండాలని పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు అంతటా ఇదే గుస గుస కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గంకి సూపరాచి తుడు మాజీ మినిస్టర్ జువ్వాడి రత్నాకర్ రావు కాంగ్రెస్ పార్టీ లో నమ్మిన బంటుగా ఇప్పుడు జువ్వాడి సోదరులకు నమ్మిన బంటుగా ఉన్నాడు 3 పర్యాయలు ఎమ్మెల్యే గా పోటీ చేసిన జువ్వాడి నర్సింగారావు కి అన్నివిధాలుగా దగ్గరుండి ప్రతి విషయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అన్నింటిని సమర్ధవం తంగా ఎదుర్కొని నిలబడ్డ కొంతం రాజం



పార్లమెంట్ ఎన్నికల ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నామినే టెడ్ పదువులు భర్తీ చేసే ఆలోచ నలో ఉన్నట్టు వినికిడి. జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో జోరుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠంపై కన్నేసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆశీస్సులు ఎవరిపైన ఉన్నాయో అని నియోజక వర్గ ప్రజలలో చర్చ జరుగుతుంది.కోరుట్ల నియోజకవ ర్గంలో నాలుగు మండలాలు ఉండగా కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ కావడంతో కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ నేత పెరమండ్ల సత్యనారాయణ గౌడ్, గంగాధర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశి స్తున్నట్టు వినికిడి. అయితే కొంతం రాజం గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా,కో రుట్ల మండల అధ్యక్షుడిగా, కోరుట్ల జడ్పీటీసీగా చేసిన అనుభవం జెడ్పీటీసీగా ఉండి ఇప్పుడి వరకు పార్టీ మారకుండా వున్నాడు ఆర్థికంగా నష్టపోయిన కూడా జువ్వాడి రత్నాకర్ రావు హయం నుండి జువ్వాడి నర్సింగరావు వరకు పార్టీని విడాక 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నాడు. పార్టీకి సేవ చేస్తూ ముఖ్య నేతల మన్ననలు అందుకున్నాడు. అందుకే కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కొంతం రాజంకే ఇవ్వడానికి జువ్వాడి నర్సింగ రావు మొగ్గు చూపుతాడు అని కాంగ్రెస్ శ్రేణులు పట్టణ ప్రజలు జువ్వాడి బ్రదర్స్ అండదండలు దండుగ కొంతం రాజం కే ఉన్నాయని విశ్వసిస్తున్నారు.



## ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల పరిధిలోని హంగర్గ గ్రామంలో లక్ష్మీ నరసింహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి గ్రామ మహిళలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ... దాతల సహకారంతో గ్రామంలో ప్రతి సంవత్సరం ఆల యంలోని ప్రత్యేక పూజలు చేస్తూ ఆలయ వార్షికో త్సవాలను నిర్వహిస్తుంటామని అన్నారు. ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ సునీత విజయ్ పటేల్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## గుమ్మడి ఆశ్రమానికి విరాళాలు.

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరి ధిలోని ఏక్లాస్ పూర్ క్యాంప్ గుమ్మడి ఆశ్రమానికి కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం లాడేగావ్ గ్రామానికి చెందిన శంకర్ రావు మారుతిరావు పటేల్ రూ.20 వేల రూపాయలు గుమ్మడి ఆశ్రమ నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. పదివేల రూపాయలు ఆయన భార్య వంతుగా, శంకర్ రావు మారుతిరావు పటేల్ రూ.10 వేల రూపాయలు ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు.




## న్యాయం చేయాలి

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ప్రతిసారి ఎస్జీ టీలే అన్యాయానికి బలి కావడం జరుగుతుందని. నిన్నటి రోజు చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలలో హేతుబద్ధీకరణ పేరుతో పలు పాఠశాలలోని కాలీలను చూపించకుండా బ్లాక్ చేశారని ముందు ప్రకటించిన కాళీలకు వెబ్ ఆప్షన్ ఇచ్చే సమయంలో చూపించిన ఖాళీలలో చాలా తేడా ఉందని ప్రతి విషయంలోను ఎస్ జి టి లకు చాలా అన్యాయం జరుగుతుందని అన్నారు. పదమూడు న్నర ఏండ్ల తర్వాత తొలిసారి బదిలీ అవుతున్న అనే సంతోషం క్షణం కూడా ఉంచకుండ ఎస్జీటీ లకను మానసిక వేదనకు గురి చేస్తున్నారు. హేతు బద్దికరణ సాకుతో ఎస్జీటీలను రిలీవ్ చేయడం లేదు. ఖలీ స్థానాల్లో తాత్కాలిక విద్య వాలెంటర్స్ నియమించి బదిలీ అయినా ఎస్జీటీ ఉపాధ్యాయ లను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు ప్రభుత్వం తీసుకున్న ఈ విధానానికి నిరసనగా పెద్దలింగా పూర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు.



## డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నూకపల్లిలో డబల్ బెడ్ రూం ఇండ్ల విద్యుత్ పనుల కోసం నిదులు మంజూరు చేయాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణములో బీద బడుగు బలహీన, మైనారిటీ, ఎస్సీ/ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల పేద ప్రజల కొరకు గానూ నూకపల్లి గ్రామ పరిధిలో 4520 ఇండ్లతో ఒక అర్బన్ హౌసింగ్ కాలనీ నిర్మాణము చేపట్టడము జరిగినది. ఇందులో, ఇంత వరకు 3720 గృహములు పూర్తి చేయబడి లబ్ధి ధారులకు కేటాయించడము జరిగినది. ఇంకానూ 800 ఇండ్ల వరకు గృహములు నిర్మాణము పూర్తి దశలో వున్నవి.ఇంత పెద్ద కాలనీలో ప్రజలకు లబ్ధిదారులకు సౌకర్యం కల్పించుట ప్రస్తుతము అత్యధిక ప్రాదాన్యత గల అంశము అని నిధుల మంజూరీ అవసరము అని,ప్రజలు నివాసము వుండుటకు అవసరమగు విధ్యుత్ శక్తి లైన్ లు, విధ్యుత్ పానెల్ బోర్డు ల కోసం జగిత్యాల 2 బీహెచ్‌కే కాలనీ నూకపల్లిలో లబ్దిదారులకు పూర్తి విద్యుత్ సౌకర్యములు కల్పించుటకు గానూ నిధులు మంజూరీ చేయగలరని వినతి పత్రం అందజేశారు., ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.



## సఫాయి అప్నావో బిమారీ భగావో కరపత్రాల విడుదల

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా సోమవారం కోరుట్ల మున్సిపల్ ఆఫీసు నందు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో సఫాయి అప్నావో బిమారీ భగావో కార్యక్రమంలో భాగంగా ఐఈసీ మెటీరియల్, పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఇది జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది. దీనిలో భాగంగా పాఠశాలలు, మరియు అంగన్వాడి సెంటర్ల యందు పరిశుభ్రతపై దృష్టి సాధించడమే కాకుండా పట్టణ ప్రజలు తీసుకుంటున్న నీటి నాణ్యత పై కూడా శ్రద్ధను వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి జూనియర్ అకౌంటెంట్ శివకుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత

### అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు : టీపీఓ సంజన

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట మాదాసు రామచంద్ర కాలనీలో సోమవారం టౌన్ ప్లానింగ్ అధికారి సంజన కుల్చివేతలు చేపట్టారు. అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సంజన హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మల్లంపేటలో వివిధ కాలనీలలో పెద్ద పెద్ద అంతస్తులు నిర్మిస్తున్నారని అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయాలని స్థానికులను కోరారు. మా దృష్టికి వస్తే వెంటనే కూల్చివేస్తామన్నారు. అక్రమ నిర్మాణదారులు ఎలాంటి అనుమతి లేకుండా నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కూల్చివేతలలో చైన్ మెన్ సతీష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### ప్రజలకు మంచి చేయాలని చిత్తశుద్ధి ఉంటే చాలు

# పదవి అవసరం లేదు

### ఎంపీపీ వల్లేపల్లి సునీత

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ... ఈ సమావేశం చివరి సమావేశం కావడంతో ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు మనల్ని ఎంపీటీసీగా గెలిపించి సేవ చేయమని అవకాశం కల్పించారని ఆమె అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పరిపాలనను సాపిగా సాగించవచ్చు. అని కొనియాడారు. ప్రజలకు మంచి చేయాలని చిత్తశుద్ధి ఉంటే చాలు పదవి అవసరం లేదని సభలో తెలిపారు. ఆమె అధికారులకు చివరి సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సమావేశం సమావేశానికి సకాలంలో వచ్చి అధికారులు తమకు అన్ని విధాల సహాయ సహకార అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎవరు వచ్చినా వారికి ఇలాంటి సహకారాలు ఎల్లప్పుడూ అందించాలని అధికారులతో ఆమె అన్నారు. ఈ సమావేశం సందర్భంగా ఎంపిటిసిలందరికీ ఆమె పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఏంపిపి గంగాధర్ పటేల్ ఎంపిటిసి కొట్టం మనోహర్, ఫారూఖ్, అనంత విట్టల్, ఉమా రాంబాబు, సరితా మారుతి సుజాత వెంకటరెడ్డి అధికారులు.. ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఎంపీఓ మారుతి, ఏపీవో గంగారం, ఏపీఎం బసవంతరావు, డాక్టర్ సుప్రియ మండల విస్తీర్ణ అధికారి గోవర్ధన్ సూపర్వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ

# సైతాన్ బ్యూటీ

సైతాన్ వెబ్ సిరీస్ చూసినవాళ్లకు దేవియానిశర్మ పెర్ఫార్మెన్స్ ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. సైతాన్, సేవ్ ది టైగెర్స్ వెబ్ సిరీస్ ల ద్వారా పాపులర్ అయిన నార్త్ ఇండియన్ బ్యూటీ దేవియాని శర్మ. ఈ అమ్మడు సైతాన్ లో చేసిన భయంకరమైన పెర్ఫార్మెన్స్ ని ఎవరు కూడా మర్చిపోరు. అలాగే సేవ్ ది టైగెర్స్ లో కార్పొరేట్ విమెన్ గా అదే స్థాయిలో ఆటిట్యూడ్ ఉన్న క్యారెక్టర్ లో నటించి మెప్పించింది. మహి వి రాఘవ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్ లతో దేవియాని శర్మకి టాలీవుడ్ లో మంచి గుర్తింపు వచ్చింది. రొమాంటిక్ మూవీతో ఈ బ్యూటీ టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తరువాత సినిమాలలో పెద్దగా అవకాశాలు రాకపోయిన వెబ్ సిరీస్ లలో మాత్రం ఛాన్స్ లు అందుకుంది. అనగనగా అనే వెబ్ సిరీస్ లో కూడా నటించింది. అయితే దేవియాని శర్మకి బాగా పేరు తీసుకొచ్చింది మాత్రం సైతాన్ అని చెప్పాలి. ఇదిలా ఉంటే ఈ హాట్ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన హాట్ అండ్ గ్లామరస్ ఫొటోలని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాగ్రామ్ లో బ్లాక్ కలర్ సింగిల్ పీస్ బికినీలో అదిరిపోయే ఫొటోని షేర్ చేసింది. ఈ ఫొటో కాస్తా ఇప్పడు వైరల్ అవుతోంది. దేవయాని శర్మ బికినీలో అదిరిపోయిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ బ్యూటీ గ్లామర్ కు తగ్గట్టుగా మంచి ఆఫర్స్ వస్తే టాలీవుడ్ లో గ్లామర్ క్వీన్ అయ్యే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఈ బ్యూటీ ఎంత బోల్డ్ గా ఉందో పెర్ఫార్మెన్స్ కూడా అంతే బోల్డ్ గా ఉంటుందని సైతాన్ వెబ్ సిరీస్ చూసిన వారు కామెంట్స్ చేస్తున్నారు. అంజలి ఝాన్సీ వెబ్ సిరీస్ లో కూడా దేవియాని శర్మ కీలక పాత్రలో కనిపించింది.

